
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 279 | మంగళవారం 29 జూలై 2025 | పేజీలు : 4 | వెల : 3/-

# అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుంది

## 2019 తర్వాత ఏపీలో వచ్చిన ప్రభుత్వం నుంచి సహకారం ఆగిపోయింది

## సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలి

## సింగపూర్ దేశ మంత్రి టాన్సీ లెంగ్ వెల్లడి






**(అంకుశం, అమరావతి, జూలై 29):**

సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటన చేశారు. వివిధ రంగాల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధతను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రి చేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్దంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ - మిగతా2లో



## కమల్ హాసన్‌ను అభినందించిన సానా సతీష్ బాబు





**అంకుశం ప్రతినిధి అమరావతి జూలై 29**

చెన్నై కు చెందిన సినిమా స్టార్ మక్కల్ నిధి మయం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కమల్ హాసన్ ను అభినందించిన తెలుగుదేశం పార్టీ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఇటీవలనే కమల్ హాసన్ రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన విషయం తెలిసిందే ఈరోజు రాజ్యసభలో కమలహాసన్ కలుసుకున్న సతీష్ బాబు అభినందించి పలు అంశాలపై ఇరువురు చర్చించుకున్నారు అదేవిధంగా ఈరోజు ఢిల్లీలో ఉదయం బిజెపి ఓ బి సిజాతీయ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ ఏర్పాటుచేసిన బ్రేక్ ఫాస్ట్ విందులో పాల్గొన్నారు ఓ బి సి సమస్యలపై రాబోవు రోజుల్లో వ్యవహరించాల్సిన అంశాలపై సానా సతీష్ బాబు డాక్టర్ లక్ష్మణ్ చర్చించారు ఈ సమావేశంలో సానా సతీష్ బాబు తో పాటు బిజెపి ఎంపీ బీసీ నేత కృష్ణయ్య నీరబ్ శేఖర్ ఉత్తర ప్రదేశ్ సుజిత్ కుమార్ ఒడిశాకు చెందిన నాయకులు పాల్గొన్నారు

## విశాఖ వేదికగా నవంబర్ 14, 15 తేదీల్లో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్

### మంత్రి లోకేశ్ ఛైర్మన్‌గా కమిటీ ఏర్పాటు

### సభ్యులుగా ఐదుగురు మరో మంత్రులు



(అంకుశం, అమరావతి, జూలై 29): రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే విశాఖ వేదికగా నవంబర్ 14, 15 తేదీల్లో పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సమ్మిట్ నిర్వహణకు పలు కమిటీలు ఏర్పాటు చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆరుగురు మంత్రుల బృందంతో కమిటీ ఏర్పాటు చేసింది. ఈ మంత్రుల బృందానికి మంత్రి లోకేశ్ ఛైర్మన్‌గా వ్యవహరించను న్నారు. సభ్యులుగా మంత్రులు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేశ్, నారాయణ, కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు. వసతుల కల్పన, ఏర్పాట్లకు సంబంధించి అధికారులతో మరో 9 వర్కింగ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు.

## పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం



- వైఎస్ జగన్ సంచలన ప్రకటన
- ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్‌లో నమోదు చేయొచ్చు
- ఫలానా వ్యక్తి లేదంటే ఫలానా అధికారి అన్యాయంగా ఇబ్బంది పెడితే ఆ వివరాలు ఎంట్రీ చేయాలి
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన ఉంటుంది

## పవన్ కల్యాణ్ న్యూ ప్లాన్



- ఏనుగుల గుంపు కదలికలపై వాట్సాప్ ద్వారా హెచ్చరికలు..
- ఏనుగులు ఎటువైపు వెళ్తున్నాయనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ
- ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు.
- అవి వెళ్లే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి

**అమరావతి**


చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగులు గుంపులు గుంపులుగా సంచరిస్తున్న క్రమంలో అటవీ శాఖ ఉన్నతాధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంగళవారం రాష్ట్ర సచివాలయంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో ఏనుగుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనను అధికారులు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌కు వివరించారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. ఏనుగులు - మిగతా3లో

# అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామిగా ఉంటుంది

-మొదటిపేజీ తరువాయి
హ్యాండిల్ లో ట్వీట్ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఏపీతో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు. భారత్ లో అత్యంత వేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఏపీలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఏపీలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకు ఆ సంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సీఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఏపీ రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్ లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తన ట్వీట్ లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఏపీ అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఏపీలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఏపీ అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రుల బృందం సింగపూర్ పర్యటన ఫలప్రదం కావాలని కోరుకుంటున్నట్టు సింగపూర్ మంత్రి ట్వీట్ లో పేర్కొన్నారు.

**ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది**

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఏపీ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఏపీ ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఏపీ ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఏపీ-సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్ తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సీఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఏపీ అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువైనదని సీఎం తన ట్వీట్ లో పేర్కొన్నారు. ఏపీ అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాల వల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సీఎం అన్నారు. ఏపీలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర-2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సీఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు. పట్టణ, గ్రామీణాభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం వేసుకున్న ప్రణాళికలకు సింగపూర్ తోడైతే ప్రజల ఆశలను నెరవేర్చగలమని సీఎం తన ట్వీట్ లో ఆకాంక్షించారు. పరస్పరం గౌరవించుకుంటూ వివిధ రంగాల్లో అభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పని చేద్దామని సీఎం పేర్కొన్నారు.



# ఆదాయం తగ్గిందా.. లెక్కలు ఏం చెబుతున్నాయ్



**విజయవాడ :** పాలనలో ఒక్కొక్కరిది ఒక్కో విధానం. కొందరు అభివృద్ధి ఫలాలు ప్రజలకు అందించడం ద్వారా ఆర్థిక లావాదేవీలు పెరిగి ప్రభుత్వ ఆదాయం పెంచుకోవాలని చూస్తారు. మరికొందరు నేరుగా ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా నగదును అందించి.. వారిలో ఆర్థిక అభివృద్ధి పెంచాలని చూస్తారు. తద్వారా వారికి కొనుగోలు శక్తి పెరిగి పనుల రూపంలో ప్రభుత్వానికి ఆదాయం పెరుగుతుందని భావిస్తారు. అయితే ఇందులో మొదటి అంశాన్ని ప్రస్తుత సీఎం చంద్రబాబు ఎంచుకున్నారు. రెండో మార్గాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేశారు. అయితే చంద్రబాబు ఆలోచనలు దూర దృష్టితో ఉంటాయి. భవిష్యత్తు తరాల ప్రయోజనాలు, వారికి ఉత్తమ ఉపాధితో పాటు ఉద్యోగాలు అందించేందుకు ప్రయత్నిస్తూ ఉంటారు. అందులో భాగమే ఐటీ రంగం. అయితే ఇక జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను విపరీతంగా అమలు చేయడం ద్వారా ప్రజల్లో డబ్బు చలామని పెంచారు. తద్వారా ప్రజల్లో కొనుగోలు శక్తిని పెంచారు. అయితే ఇంత చేసిన ఏపీలో ఆర్థికాభివృద్ధి పెరగకపోవడం, ప్రభుత్వ ఆదాయం జరగకపోవడం ఆందోళన కలిగించే విషయం ఏపీలోకూటమి అధికారంలోకి వచ్చి ఏడాది అవుతోంది. జగన్మోహన్ రెడ్డి అధికారం కోల్పోయి కూడా ఏడాది అవుతోంది. అయితే 2025 ? 26 ఆర్థిక సంవత్సర మొదటి త్రైమాసికంలో ఏపీ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీవ్రంగా దిగజారిందని జగన్ ఆరోపించారు. గణాంకాలతో సహా పేర్కొన్నారు. ట్విట్టర్ వేదికగా పోస్ట్ చేశారు. రాష్ట్ర ఆర్థిక స్థిరత్వం ప్రమాదంలో ఉందని జగన్ అభిప్రాయపడ్డారు. అయితే జగన్ కంట్రోల్ అండ్ ఆడిటర్ జనరల్ కాగ్ నివేదికలతో సహా వెల్లడించడం విశేషం. ఇదేనా సంపద పెంచడం అంటూ జగన్మోహన్ రెడ్డి ఎద్దేవా చేశారు. దీంతో ఇది వైరల్ అంశంగా మారింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంతో పోల్చితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం లో.. రాష్ట్ర సొంత ఆదాయం కేవలం 3.47% మాత్రమే. కేంద్రం నుంచి వచ్చిన నిధులు అన్నీ కలిపి చూస్తే ప్రభుత్వ ఆదాయంలో మొత్తం 6.14% వృద్ధి మాత్రమే ఉంది. అదే సమయంలో రాష్ట్ర హక్కులు ఏకంగా 15.61 శాతం పెరగడం దారుణం. దీనిని ఉదహరిస్తూ చెప్పారు జగన్మోహన్ రెడ్డి. రాష్ట్రంలో సంపద సృష్టి, ఆదాయం పెంపొందించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. అయితే కూటమి పెద్దలు బాగానే కష్టపడుతున్నారు. రాష్ట్రానికి పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చేలా ఉన్నాయి. మరోవైపు పింఛన్ల లబ్ధిదారుల కు వెయ్యి రూపాయల పెంచి అందిస్తున్నారు. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల నిర్మాణం జరుగుతుంది. పెద్ద ఎత్తున మౌలిక వసతుల కల్పన జరుగుతోంది. అయినా సరే ప్రభుత్వానికి నేరుగా ఆశించిన స్థాయిలో ఆదాయం రాకపోవడం ఏమిటి అనేది చర్చ. సంపద సృష్టిస్తానన్న చంద్రబాబు అప్పుల మీద ఆధారపడడం ఏమిటనేది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మిగులుతోంది. ఇంత పెద్ద పరిశ్రమలు వస్తున్నాయి. పెట్టుబడులు వస్తున్నాయి. కానీ పనుల రూపంలో ఆదాయం పెరగడం ఏమిటి అనేది ఒక రకమైన ప్రశ్న.అయితే చంద్రబాబు ఆలోచనలన్నీ భవిష్యత్తు తరాలను ఆలోచించుకొని ఉంటాయి. అయితే ఆ ఆలోచనల ఫలితాలు రావడానికి చాలా సమయం పడుతుంది. 1995లో అధికారం చేపట్టారు చంద్రబాబు. అప్పటినుంచి 2004 వరకు ఐటీ పరిశ్రమలపై ఎక్కువగా దృష్టి పెట్టారు. రసాయన రంగానికి ప్రోత్సాహం అందించారు. కానీ వాటి ఫలితాలు 2004 తర్వాత వచ్చాయి. అప్పటికే చంద్రబాబు అధికారానికి దూరమయ్యారు. రాజశేఖర్ రెడ్డి అధికారంలోకి వచ్చారు. 2014లో అధికారంలోకి వచ్చారు చంద్రబాబు. ఆ సమయంలో అనంతపురం జిల్లాకు కియో పరిశ్రమలను తెప్పించారు. కానీ ఆ పరిశ్రమ ఉత్పత్తులను ప్రారంభించింది 2019 తర్వాత. ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు ప్రభుత్వానికి ఆదాయం కూడా అప్పటినుంచి ప్రారంభం అయింది. అంటే ముందు ప్రభుత్వాలు చేసిన ఫలితాలు తర్వాత ప్రభుత్వాలు అనుభవిస్తాయన్నమాట. అయితే ఈ విషయంలో చంద్రబాబు ముందు చూపు.. తరువాత ప్రభుత్వాలకు ఎంతో మేలు చేశాయి.ప్రస్తుతం రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తుండడం వాస్తవం. ప్రపంచ దిగ్గజ సంస్థలు సైతం వస్తుండడం నిజం. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేయడం కూడా అంతే వాస్తవం. అమరావతి రాజధాని నిర్మాణ పనులు ప్రారంభం కావడం కూడా నిజం. అయితే ఇవి సన్నాహాల్లో మాత్రమే ఉన్నాయి. ఇంకా పూర్తిస్థాయిలో పనులు ప్రారంభం కాలేదు. ప్రారంభమైన మరుక్షణం నుంచి పన్నుల రూపంలో ఆదాయం పెరుగుతుంది. నిర్మాణ రంగంలో ఉత్పత్తులపై వచ్చే పన్నులు పెరుగుతాయి. తద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. ప్రస్తుతం సింగపూర్ పర్యటనలో ఉన్నారు సీఎం చంద్రబాబు. అక్కడ స్థిరపడిన చాలామంది ప్రవాస ఆంధ్రులు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అయితే అలా ఒప్పుకున్న వెంటనే ఏపీ ప్రభుత్వానికి ఆదాయం పెరగదు. పెట్టుబడులు పెట్టి ఉత్పత్తులు ప్రారంభించిన తర్వాతే ప్రభుత్వానికి ఆదాయం సమకూరేది. అయితే ఇప్పుడు ఏపీ ఆర్థిక పరిస్థితి మరింతగా ముందుకు కదలక పోవడానికి ఆదాయం సమకూరకపోవడమే కారణం. కానీ జగన్మోహన్ రెడ్డి సైతం అభివృద్ధి పనులు చేపట్టలేదు. పరిశ్రమలను తెప్పించలేదు. కానీ ముందు ప్రభుత్వం చేసిన పనులు ఫలితాలు.. తరువాత ప్రభుత్వంగా జగన్ దక్కించుకున్నారు. ఇప్పుడు కూడా అదే జరిగింది. జగన్ సర్కార్ చర్యలు పుణ్యమా అని ప్రస్తుత ప్రభుత్వానికి ఆదాయం తగ్గినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## కేబినెట్ షఫ్లింగ్ పై ఆశలు

## రెడ్డమ్మకు అవకాశం...

**కడప :** కూటమి ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ. ఇప్పుడు అందరి నోటా వినిపిస్తున్న మాట. క్యాబినెట్ షఫ్లింగ్ ఎప్పుడో..ఎంతమందిని తప్పించి..మరెంతమంది కొత్తవారిని తీసుకుంటారో తెలియదు కానీ..మంత్రివర్గ విస్తరణ జరిగితే తమకు బెర్త్ పక్కా అంటూ ఊహల్లో తెలియాడుతున్నారు ఆశావహులు. ఉమ్మడి కడప జిల్లా నుంచి ఇద్దరి పేర్లు క్యాబినెట్ రేసులో సౌండ్ రీసౌండ్ చేస్తున్నాయ్. మొదటి ప్రయత్నంలోనే గెలిచి ఫైర్ బ్రాండ్ లీడర్గా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే మాధవిరెడ్డి ఒకరు అయితే..మరొకరేమో పార్టీకి వీర విధేయుడు పుట్టా సుధాకర్యాదవ్.చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, కడప అంటే విడిపోయిన నాలుగు జిల్లాలు ఉమ్మడి రెండు జిల్లాలకు కలిపి కొత్తగా ఎమ్మెల్యే అయిన రాయచోటి శాసనసభ్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మొదటి విడతలో మంత్రివర్గంలోకి తీసుకున్నారు. నాలుగు జిల్లాలకు కలిపి ఒకరే మంత్రిగా ఉండటాన్ని కొంతమంది పెద్దలు పార్టీ హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లడంతో విస్తరణలో మరొకరికి అవకాశం ఇస్తామన్నారని టాక్. దీంతో ఉమ్మడి కడప జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పేరు మంత్రివర్గ విస్తరణలో ప్రముఖంగా వినిపిస్తోంది.

గతంలో టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు టీటీడీ ఛైర్మన్గా పనిచేసిన పుట్టా..మైదుకూరు నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలోని చాలా నియోజకవర్గాల్లోని టీడీపీ నేతలతో సన్నిహిత సంబంధాలున్నాయ్. శ్రీవారి సేవతో పాటు సమాజసేవ చేసి చంద్రబాబుకు నమ్మినబంటుల ఉంటున్నారు. పైగా ఉమ్మడి కడప జిల్లాలో ఒకే ఒక బీసీ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్. ఆర్థికంగా, సామాజికంగా సేవా దృక్పథం కలిగిన వ్యక్తి కావడం పుట్టా సుధాకర్ యాదవ్కు కలిసి వచ్చే అంశాలు.ఇక మొదటి ప్రయత్నంలోనే కడప ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి హిస్టరీ క్రియేట్ చేశారు రెడ్డప్ప గారి మాధవి రెడ్డి. మైనార్టీల కంచుకోటైన కడపలో గెలిచి, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విప్ పదవిని కూడా దక్కించుకున్నారు. కడప నగరంలో ఓవైపు అభివృద్ధిపై ఫోకస్ పెట్టడంతో పాటు..ప్రత్యర్థి వైసీపీతో ఢీ అంటే ఢీ అంటుండటం మాధవిరెడ్డికి కలిసొచ్చే అంశాలు. ఆమె ఫస్ట్ టైమ్ ఎమ్మెల్యే కావడం..జిల్లా టీడీపీ ఎమ్మెల్యేలు, మిగతా నేతల్లో సీనియర్లు ఎక్కువ. ఇది మాధవి రెడ్డికి కాస్త ఇబ్బందిగా మారొచ్చు. అయినా మంత్రి పదవి రేసులో కడప శివంగిగా పిలవబడే మాధవి రెడ్డి పేరు కూడా బలంగా వినిపిస్తోంది.మాధవిరెడ్డి భర్త కడప జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్రెడ్డి ఆర్థికంగా బలవంతుడు కావడంతో పాటు నేరుగా చంద్రబాబు లోకేశ్తో టచ్లో ఉంటూ పొలిట్ బ్యూరో వ్యవహారాలు చక్కబెడుతుంటారు. మంత్రి పదవి వస్తే జిల్లాపై పట్టు పెంచుకోవడానికి అవకాశం ఉంటుందనే భావనతో భార్యకు మంత్రి పదవి తెచ్చుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారట. కడప మహానాడు వేదికగా శ్రీనివాస్ రెడ్డి భావోద్వేగం భార్యకు మంత్రి పదవి కోసమే అంటూ లోకల్ పార్టీలో టాక్.ప్రభుత్వ ఏర్పాటు అప్పుడే మాధవిరెడ్డికి మంత్రివర్గంలో చోటు దక్కుతుందని అనుకున్నారు. అప్పుడు కుదరలేదు. మహానాడు వేదికగా ఏకంగా సీఎం చంద్రబాబు మాధవిరెడ్డిని పొగడటంతో ఆమెకు బెర్త్ పక్కా అన్న ఊహాగానాలు ఎక్కువయ్యాయి. అయితే మంత్రిగా అవకాశం ఇవ్వాలనుకుంటే బీసీ కోటా లేకపోతే మహిళా కోటా.. ఇలా చూస్తే వీరిద్దరిలో ఒకరికి అవకాశం తప్పనిసరి.

## అమరావతి క్వాంటం వ్యాలీ ప్రయోజనాలు అందుకోండి

సింగపూర్ లోని పారిశ్రామికవేత్తల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో సీఎం చంద్రబాబు



**(అంకుశం, అమరావతి, జూలై 29) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్కు సింగపూర్లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## తెలంగాణలోని ఏపీ హెూంగార్డులను రప్పించండి :

హెూంగార్డులకూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు:

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ



**అంకుశం ప్రతినిధివిజయవాడ, జూలై 29:** తెలంగాణాలో వుంటున్న 400 మంది హెూంగార్డులను మన రాష్ట్రానికి తీసుకు రావాలని, వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ), రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కె. రామకృష్ణ మంగళవారం హెూమ్ మంత్రి శ్రీమతి వంగలపూడి అనితకు వినతిపత్రాన్ని సమర్పించారు. అలాగే వారికి రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ కార్యక్రమాలు వర్తింప చేయాలని కోరారు. తెలంగాణాలో ఉంటున్న మన హెూంగార్డులను కానిస్టేబుళ్ళ నియామకాల్లో పక్కన పెట్టడం వలన చాలా నష్టపోతున్నారని రామకృష్ణ అన్నారు. కుటుంబ కారణాలు, ఆరోగ్య సమస్యలు, విద్యా అవసరాలు, భద్రతా దృష్టితో హెూంగార్డులు తీవ్రంగా బాధపడుతున్నారని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో హెూంగార్డుల శాశ్వత పరిష్కారం జరిగి ఉండాల్సిందని, కానీ ఇప్పటికీ వారు అనిశ్చితిలో ఉన్నారని కె. రామకృష్ణ గారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై హెూమ్ మంత్రిత్వ శాఖ తక్షణం సమగ్ర విచారణ జరిపి, హెూంగార్డుల బదిలీలకు అనుమతించాల్సిందిగా కోరారు.సుమారు 400 మంది హెూంగార్డులు ప్రస్తుతం తెలంగాణ నుండి ఆంధ్రప్రదేశ్లో విధులు నిర్వహిస్తున్నారని, అదే విధంగా ఆంధ్రప్రదేశ్ నుండి కూడా 400 మంది తెలంగాణలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. వీరందరినీ వారి సొంత రాష్ట్రాలకు కేటాయించాల్సిందిగా డిమాండ్ చేశారు. హెూంగార్డుల సమస్యలపై హెూమ్ మంత్రి శ్రీమతి అనిత సానుకూలంగా స్పందించటం పట్ల రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు

## పార్టీ తరపున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం

**తాడేపల్లి:** వైఎస్సార్సీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీ సమావేశం వేదికగా ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి సంచలన ప్రకటన చేశారు. కూటమి ప్రభుత్వ వేధింపుల నమోదు కోసం త్వరలో ఓ అప్లికేషన్(యాప్) తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. సోమవారం వైఎస్సార్సీపీ పీఏసీలో ఆయన మాట్లాడుతూ.. "పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదల చేయబోతున్నాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్లో నమోదు చేయొచ్చు. ఫలానా వ్యక్తి లేదంటే ఫలానా అధికారి అన్యాయంగా ఇబ్బంది పెడితే ఆ వివరాలు ఎంట్రీ చేయాలి. దానికి తగిన ఆధారాలను కూడా జత చేయొచ్చు(అప్లోడ్). అటుపై.. ఆ ఫిర్యాదు ఆటోమేటిక్గా వైఎస్సార్సీపీ డిజిటల్ సర్వర్లోకి వచ్చేస్తుంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన ఉంటుంది. బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం జరిగేలా చూస్తాం అని హామీ ఇచ్చారాయన. చంద్రబాబు ఏదైతే విత్తారో.. అదే చెట్టవుతుంది. అన్యాయానికి గురైన వారు ఎవరైనా సరే ఈ యాప్ ద్వారా ఫిర్యాదులు చేయవచ్చని.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని జగన్ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు.

## పవన్ కల్యాణ్ న్యూ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి
ఎటువైపు వెళ్తున్నాయనేది పరిశీలించడానికి డ్రోన్ టెక్నాలజీ వినియోగిస్తున్న క్రమంలో... అవి వెళ్లే అవకాశం ఉన్న మార్గాల్లోని గ్రామాలవారిని అప్రమత్తం చేయడంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామాలవారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని దిశానిర్దేశం చేశారు. ఏనుగుల కదలికలు, హెచ్చరిక సందేశాలు పంపించడాన్ని డీఎఫ్ఓ. కార్యాలయాలు, పీసీసీఎఫ్. కార్యాలయం పర్యవేక్షించాలని ఆదేశించారు. వీటితోపాటు ఏనుగుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

# ఆంధ్రప్రదేశ్‌లో 227 ఎఫ్.పి.వో లకు ఈక్విటీ గ్రాంట్ - రైతుల సాధికారతకు కేంద్రం పలు చర్యలు

- కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సమాధానం
- ప్రశ్నోత్తరాల సమయంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలపై ప్రశ్నించిన ఎంపీ కేశినేని శివనాథ్,

**అంకుశం ప్రతినిధి విజయవాడ జూలై 29:** రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, మార్కెట్ అవకాశాలను విస్తరించేందుకు, మహిళా రైతుల పాత్రను బలోపేతం చేయడంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం “10,000 రైతు ఉత్పత్తిదారుల సంస్థల స్థాపన మరియు ప్రోత్సాహం” పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు 10,000 రైతు ఉత్పత్తిదారుల సంస్థ (FPO)లు నమోదు కాగా, 5,694 రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు ఈక్విటీ గ్రాంట్ మంజూరైంది. ఇందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 227 ఎఫ్.పి.వోలు లబ్ధి పొందాయని లోక్ సభ లో మంగళవారం ప్రశ్నోత్తరాల సమయంలో విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లిఖితపూర్వకంగా బదులిచ్చారు. దేశంలో నమోదైన ఎఫ్.పి.వో ల సంఖ్య, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాల వారీగా వివరాలు, సంవత్సరాల వారీగా లబ్ధి పొందిన రైతుల సంఖ్య వివరాలు రాష్ట్రాల వారీగా, మహిళల ఆధ్వర్యంలోని ఎఫ్.పి.వో ల వివరాలు, ప్రభుత్వం చేసిన మ్యాపింగ్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పంటలు, వస్తువులు వివరాలు, ఈక్విటీ గ్రాంట్స్ మంజూరు వివరాలు, క్లస్టర్ బేస్డ్ బిజినెస్ ఆర్గనైజేషన్ (Cluster Based Business Organizations (CBBOs)) ద్వారా ఎఫ్.పి.వో లకు అందిస్తున్న శిక్షణ వివరాలపై విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖను ప్రశ్నించటం జరిగింది. ఈ ప్రశ్నలపై కేంద్ర వ్యవసాయం, రైతుల సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వివరణ ఇస్తూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి 714 ఎఫ్.పి.వో లు ఏర్పాటు అయ్యాయి. దేశవ్యాప్తంగా ఈ పథకం ప్రారంభం నుంచి ఇప్పటివరకు 36.71 లక్షల మంది రైతులు లబ్ధి పొందారన్నారని పేర్కొన్నారు.మహిళా సాధికారత దృష్ట్యా, ప్రతి ఎఫ్.పి.వో లో కనీసం ఒక మహిళా సభ్యురాలు తప్పనిసరిగా వుండేలా నిబంధనలు అమల్లో ఉన్నాయని మంత్రి తెలిపారు. దేశవ్యాప్తంగా 1,663 ఎఫ్.పి.వో లు పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో ఉన్నాయని, వీటితో పాటుగా 949 ఎఫ్.పి.వో ల్లో 50 శాతం కంటే ఎక్కువ మహిళా సభ్యులు ఉన్నారని ఆయన తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో



మాత్రమే 228ఎఫ్.పి.వో లు పూర్తిగా మహిళల ఆధ్వర్యంలో ఉండగా, 45 ఎఫ్.పి.వో ల్లో సగానికి పైగా మహిళా రైతులు సభ్యులుగా ఉన్నారన్నారు.రాష్ట్రంలో బియ్యం, పప్పులు, పసుపు, టమాటా, మామిడి, మిరపకాయ, కొబ్బరి, జీడిపప్పు వంటి పంటలతో పాటు పశుసంవర్ధక మరియు మత్స్యరంగాల అభివృద్ధికీ కూడా ఈ పథకం వర్తించిందని మంత్రి తెలిపారు..

# అనంతలో పోలీస్ శాఖకు సహకరించండి





- నిర్ధేశిత పార్కింగ్ ప్రదేశాలలోనే వాహనాలు నిలుపుకోండి
- ప్రజలకు అసౌకర్యం... వాహనాల రాకపోకలకు అడ్డంకులు కల్గిస్తే చట్టపరంగా ఫైన్స్ విధిస్తాం
- రహదారులపై అడ్డదిడ్డంగా పార్క్ చేసిన వాహనాల కోసం కొత్తగా “ వెహికల్ వీల్ లాక్స్ “ ఉపయోగిస్తున్నాం
- నూతనంగా అందుబాటులోకి తెచ్చిన వెహికల్ వీల్ లాక్స్ ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ జగదీష్
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం జూలై 29:** అనంతపురం నగరంలో వెహికల్ వీల్ లాక్స్ ను ప్రారంభిస్తున్నామని ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ప్రజలు సహకరించాలని అనంతపురం జిల్లా ఎస్పీ జగదీష్ కోరారు జిల్లా కేంద్రంలోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బందికి అనంతపురం డిస్కవరీ వారి సహకారంతో పోలీసు సిబ్బంది కోసం హెల్మెట్ బ్యాంకును మంగళవారం స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ప్రారంభించిన జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ %×%ఇందులో భాగంగా... ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సిబ్బంది కోసం 40 హెల్మెట్లు, 14 వెహికల్ వీల్ లాక్ లను వితరణగా అందజేసిన అనంతపురం డిస్కవరీ నిర్వాహకులు అనిల్ ను అభినందించిన జిల్లా ఎస్పీ జగదీష్అనంతపురం అర్బన్ సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్లలో హెల్మెట్ బ్యాంకులను ఏర్పాటు చేయాలనే సంకల్పంతో ఇదివరకే స్థానిక మహిళా పోలీసు స్టేషన్ మరియు త్రీటౌన్ పోలీసు స్టేషన్లలో వితరణగా హెల్మెట్ బ్యాంకుల ఏర్పాటుకు డిస్కవరీ అనంతపురం వారు ముందుకు రావడం ముదావహమని పేర్కొన్న జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో హెల్మెట్ ధరింపు కీలకమని ఎన్ఫోర్స్మెంటు వర్క్ నిర్వహించే పోలీసులు ప్రజల్లో అవగాహన తెస్తున్నారని... పోలీసులు చేస్తున్న కృషికి స్వచ్ఛంధ సంస్థలు గుర్తించి వితరణగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం శుభపరిణామన్నారు. వీటితో పాటు కొత్తగా 14 వెహికల్ వీల్ లాక్స్ అందజేయడం జరిగింది. ప్రజలకు అసౌకర్యం కల్గించే విధంగాను మరియు వాహనాల రాకపోకలకు ఆటంకం కల్గించే కార్లు, తదితర నాలుగు చక్రాల వాహనాలపై ఈ లాక్స్ ను ఉపయోగించి ఫైన్స్ విధించనున్నారు. ఈ కార్యక్రమంలో డిస్కవరీ అనంతపురం నిర్వాహకులు అనిల్




కుమార్, అనంతపురం అర్బన్ డీఎస్పీ వి. శ్రీనివాసరావు, ట్రాఫిక్ సి.ఐ వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ సబ్ ఆర్డినేట్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన ఎమ్మెల్సీ తోట



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 29:** రాష్ట్ర ప్రభుత్వ సబ్ ఆర్డినేట్ కమిటీ చైర్మెన్ గా నియమితులైన మండపేట నియోజక వర్గ వైసిపి ఇన్ ఛార్జ్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ను మండపేట మైనార్టీ నాయకులు అభినందించారు. మండపేట విజయ లక్ష్మి నగర్ లోని వైసిపి కార్యాలయం లో తోట త్రిమూర్తులు ను కలిసి తమ శుభాకాంక్షలు తెలిపారు. వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ రబ్బానీ నేతృత్వంలో ముస్లిం నాయకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోట త్రిమూర్తులు నాయకత్వం లో వచ్చే మున్సిపాల్టీ, అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ విజయానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. తిరిగి జగన్ ముఖ్యమంత్రి కావడం, ఈ నియోజకవర్గం లో తోట త్రిమూర్తులు ఎమ్మెల్యే గా ఎన్నిక కావడం తథ్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో టౌన్ వైసిపి మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ గౌస్ మొహిద్దిన్, నాయకులు సాహస్తే హుస్సేన్ ,షేక్ ఖలీల్, హెచ్ఎంటి అల్తాఫ్, సర్కార్, షేక్ అర్షద్ లు పాల్గొన్నారు.

# మహిళల చెస్ టోర్నమెంట్ విజేత వేములపల్లి శ్రేయ

**రూ.35,000 విలువైన డిజిటల్ చెస్ బోర్డు అందజేసిన ఎమ్మెల్యే బోడే ప్రసాద్**



**అంకుశం న్యూస్ విజయవాడ జూలై 29:** పెనమలూరు మండలం కానూరులోని శ్రీ కృష్ణ రుద్ర మెడికల్ అకాడమీలో రెండు రోజులపాటు జరిగిన మహిళల చెస్ టోర్నమెంట్‌లో వేములపల్ల శ్రేయ విజేతగా నిలిచింది. మహిళల ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌ను పురస్కరించుకుని శ్రీకృష్ణ రుద్ర మెడికల్ అకాడమీలో రెండు రోజులపాటు నిర్వహించిన ఈ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మూడు పాయింట్లు సాధించి మొదటిస్థానంలో నిలిచిన వేములపల్లి శ్రేయకు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ రూ.35 వేలు విలువైన డిజిటల్ చెస్ బోర్డును బహుమతిగా అందజేశారు. రెండు రోజులపాటు నిర్వహించిన చెస్ పోటీలకు ఔత్సాహిక చెస్ మహిళా క్రీడాకారుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మాట్లాడుతూ, చెస్, ఇతర మేధో క్రీడలనువ అభ్యసించాలని క్రీడాకారులకు సూచించారు. ఇదిలావుండగా, ఈ టోర్నమెంట్‌లో కె హేత్రిత రెండవ స్థానాన్ని పొందగా, వై అవిష్క, కె పావనిక సంయుక్తంగా మూడవ స్థానాన్ని పంచుకోగా, జి అన్వి నాల్గవ స్థానంలో నిలిచారు. చదరంగంలో మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించినందుకు, యువ ప్రతిభలో ఆరోగ్యకరమైన పోటీ స్ఫూర్తిని పెంపొందించినందుకు ఈ టోర్నమెంట్‌ను నిర్వహించడంపై పలువురు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తాడేగడప మునిసిపాలిటీ 27వ వార్డు అధ్యక్షుడు వేములపల్లి సోమశేఖర్, శ్రీ కృష్ణ రుద్ర మెడికల్ అకాడమీ డైరెక్టర్ మోదుకూరి వీరయ్య చౌదరి హాజరయ్యారు.

## అనారోగ్యం తో ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన మంత్రి సుభాష్



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 30:** అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న ఓ మహిళకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. రామచంద్రపురంలోని 4 వార్డ్ లో నివాసం ఉంటున్న ఆరి సత్యవతి ఆమె మూర్ఛ వ్యాధితో బాధపడుతుంది. ఇటీవల వంట చేసుకుంటూ పొయ్యి మీద పడటం వలన ఆమె చెయ్యి కాలి గాయం అయ్యింది. ఆమె ఆర్థిక పరిస్థితిని స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మంత్రి సుభాష్ తక్షణ సాయంగా రూ.10 వేలు చెక్కు అందజేసి మానవత్వం చాటుకున్నారు. మహిళకు ఆర్థిక సహాయం పట్ల ఆమె కుటుంబ సభ్యులతో పాటు, స్థానిక నాయకులు మంత్రి సుభాష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## తిరుమల వెంకన్నకు బంగారు శంఖు, చక్రాలు విరాళం





**అంకుశం న్యూస్ తిరుమల జూలై 29:** చెన్నైకు చెందిన సుదర్శన్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళవారం సుమారు రూ.2.40 కోట్లు విలువైన దాదాపు రెండున్నర కేజీల బంగారు శంఖు, చక్రాలను విరాళంగా అందించింది.ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరికి శంఖు, చక్రాలను అందజేశారు.

## ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం

**మేయర్ మహమ్మద్ వసీం విమర్శ**



**అంకుశం న్యూస్ అనంతపురం. జూలై 29:** గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం విస్మరించిందని నగర మేయర్ మహమ్మద్ వసీం విమర్శించారు. నగరంలోని 32వ డివిజన్ పరిధిలో నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ’ కార్యక్రమంలో మేయర్ మహమ్మద్ వసీం పాల్గొన్నారు.ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా పేదల జీవితాల్లో చీకట్లు నింపిందని విమర్శించారు. ప్రజలను మోసం చేయడమే చంద్రబాబు నైజమన్నారు. కూటమి వైఫల్యాలను ఇంటింటా ఎండకడతామని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం రెడ్ బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురి చేస్తోందన్నారు.వైసీపీ పాలనలో 32వ డివిజన్ పరిధిలోనే రూ 1.5కోట్లు మౌలిక సదుపాయాల కల్పనకు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వంలో అభిరుద్ది ఊసే లేదని విమర్శించారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు కమల్ భూషణ్,శ్రీనివాసులు,వైసీపీ నాయకులు దాదా ఖలందర్, భరద్వాజ్, కాకర్ల శీనా,శోభ,ఉషా, కుమార్,కిరణ్,సంతోష్, సుకుమార్, అశోక్, పెన్నోబిలేశు,జయరాం, జయరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేగుళ్ళ



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 29:** మండపేట నియోజకవర్గం మండపేట మండలం, పేకేటిపాకలు గ్రామంలో గత వైసీపీ ప్రభుత్వం లాగా కాకుండా రాష్ట్రంలో ప్రస్తుతం ప్రజల చెంతకే కూటమి ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు స్పష్టం చేశారు. మండపేట మండలం, పేకేటిపాకలు గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే వేగుళ్ళ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతీ ఇంటికి వెళ్ళి కూటమి ప్రభుత్వ హయంలో ఏడాది కాలంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు ఆయన వివరించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. స్థానికంగా నెలకొన్న సమస్యలను గ్రామస్తులను అడిగి తెలుసుకొని సమస్యల పరిష్కారానికి తోడ్పాటు అందిస్తామని వారికి ఆయన భరోసా కల్పించారు. మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతు ఇవ్వాలని కోరారు. భవిష్యత్తులో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు, అభివృద్ధి పథకాలకు కేంద్ర బిందువుగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లాని రాజేశ్వరికి డాక్టరేట్ ప్రదానం

## - డా. నల్లానికి పలువురి అభినందనలు

**అంకుశం న్యూస్ అనంతపురము, జూలై 29 :** శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ సామాజిక శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని నల్లాని రాజేశ్వరికి వర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. విభాగాధిపతి ప్రొఫెసర్ జి.వి. రమణ మార్గదర్శకత్వంలో రాజేశ్వరి పరిశోధన పూర్తి చేశారు. "అనంతపురం జిల్లాలో బాలకార్మిక వ్యవస్థ - సమస్యలు, సవాళ్లు - ఒక అధ్యయనం" అనే అంశంపై పరిశోధన చేశారు. ఈ మేరకు వర్సిటీ ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రముఖ విద్యావేత్త, సామాజిక కార్యకర్త, రచయిత్రి, కవయిత్రి, కాలమిస్ట్ నల్లాని రాజేశ్వరి తన పరిశోధన గ్రంథంలో పలు కీలక సూచనలు చేశారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు చట్టాలను కఠినంగా అమలు చేయాలని కోరారు. బాలలహక్కుల పరిరక్షణ సామాజికబాధ్యత అని రాజేశ్వరి పేర్కొన్నారు. తన పరిశోధనకు డాక్టరేట్ ప్రదానం చేసిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి, పి.హెచ్డి. గైడ్ ప్రొఫెసర్ జి.వి రమణకు, పరిశోధన, అభివృద్ధి విభాగం డీన్ కు, పరిశోధనలో సహకరించిన అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా బాలల సంక్షేమ సమితి (సి.డబ్ల్యు.సి) చైర్ పర్సన్ గా 2018-21 కాలంలో నల్లాని విశేష సేవలందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో విద్యాహక్కుచట్టం పటిష్ట అమలుకు రాష్ట్ర ప్రభుత్వ సలహామండలి సభ్యురాలిగా కీలక సేవలందించారు. మూడు దశాబ్దాలకు పైగా విద్య, సాహిత్య, సామాజిక సేవారంగాల్లో కృషి చేస్తూ, ఎం.ఏ., బి.ఎడ్., పిజిడిసిఏ., పూర్తిచేసిన రాజేశ్వరికి డాక్టరేట్ లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

**::నిరంతర స్ఫూర్తిదాత నల్లాని రాజేశ్వరి ::**

విద్య, సాహిత్య, సాంస్కృతిక, సామాజిక సేవారంగాల్లో విశిష్ట సేవలందిస్తూ నిరంతర స్ఫూర్తిదాతగా నిలిచారు నల్లాని రాజేశ్వరి. మూడు దశాబ్దాలకు పైగా బహుముఖ సేవలందిస్తున్న ఆమె పలు అవార్డులు, సత్కారాలను అందుకున్నారు. దక్షిణ భారత మహిళా విజేత - 2025 పురస్కారాన్ని ఈ ఏడాది జూలై 6న చెన్నైలో స్వీకరించారు. గతంలో నల్లాని రాజేశ్వరి సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం "రాజ్యమహిళా సమ్మాన్" అవార్డు - 2014ను ప్రకటించింది. ఒక రాష్ట్రం నుంచి కేవలం ఒకరికి మాత్రమే ఇచ్చే ఈ అవార్డును, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 2015 మార్చి 8వ తేదీన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెల్లూరు సభలో రాజేశ్వరికి అందజేసి, ఆమెను ఘనంగా సత్కరించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తరపున విశిష్ట మహిళా అవార్డు - 2018, ఉగాది



పురస్కారం - 2017 ను ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా రాజేశ్వరి అందుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా మూడుసార్లు ప్రతిష్టాత్మక అవార్డులను అందుకోవడం నల్లాని రాజేశ్వరి సేవలకు నిదర్శనం.

# ఈనెల 30వ తేదీన జిల్లాలో మంత్రివర్యులు కొలుసు పార్థసారథి పర్యటన

**అంకుశం న్యూస్ అనంతపురం జిల్లా 29 :**అనంతపురం జిల్లాలోని వివిధ నియోజకవర్గాల్లో మంత్రి పార్థసారథి పాల్గొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, చాపిరిలో నిర్వహించే "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో పాటు పాల్గొననున్న మంత్రి కొలుసు పార్థసారథిలి అనంతరం గృహనిర్మాణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహించనున్న మంత్రి..లి 30వ తేదీన గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ మరియు ఐ.అండ్.పిఆర్ శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి జిల్లాలో పర్యటించనున్నారు. జిల్లాలోని కళ్యాణదుర్గం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో పాటు మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొననున్నారు. మంత్రి పర్యటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 30వ తేదీన ఉదయం 6 గంటలకు కర్ణాటకలోని బెంగళూరు నుంచి బయలుదేరి లేపాక్షి, మడకశిర, పావగడ మీదుగా ఉదయం 10 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే రెసిడెన్సికి మంత్రి చేరుకుంటారు.లిఅనంతరం




ఉదయం 10:30 గంటలకు ఎమ్మెల్యే రెసిడెన్సి నుంచి బయలుదేరి 10:35 గంటలకు కళ్యాణదుర్గం పట్టణంలోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయానికి చేరుకుని 10:45 గంటల వరకు మంత్రి స్వామి వారిని దర్శనం చేసుకుంటారు. తదనంతరం శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయం నుంచి బయలుదేరి ఉదయం 10:50 గంటలకు వాల్మీకి సర్కిల్ కి చేరుకొని అక్కడ 11 గంటల వరకు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవంలో మంత్రి పాల్గొంటారు. ఆ తరువాత అక్కడ నుంచి బయలుదేరి 11:05 గంటలకు పట్టణంలోని పాత బస్టాండ్ కి చేరుకొని మౌలిక సదుపాయాల పనులకు పునాది రాయి వేసే కార్యక్రమంలో మంత్రి పాల్గొంటారు.లిఅనంతరం 11:15 గంటలకు అక్కడ నుంచి బయలుదేరి 11:20 గంటలకు ఎమ్మెల్యే రెసిడెన్సికి చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 11:20 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గంలోని చాపిరి గ్రామంలో నిర్వహించే "సుపరిపాలనలో తొలి అడుగు - ఇంటింటికీ టి.డి.పి." కార్యక్రమంలో మంత్రివర్యులు పాల్గొంటారు.లిఈ కార్యక్రమం తర్వాత మధ్యాహ్నం 1 గంట నుంచి 01:30 గంటల వరకు పార్టీ క్యాడర్ సమావేశానికి మంత్రి హాజరవుతారు. మధ్యాహ్నం 01:30 గంటల వరకు 02 గంటల వరకు రిజర్వు టైం కేటాయించారు.


- మధ్యాహ్నం 02:00 గంటల నుంచి 03:30 గంటల వరకు గృహనిర్మాణ కార్యక్రమంపై మంత్రిసమీక్షిస్తారు. మధ్యాహ్నం 03:30 గంటల కళ్యాణదుర్గంలోని ఎమ్మెల్యే రెసిడెన్సీ నుంచి బయలుదేరి పావగడ, మడకశిర, లేపాక్షి మీదుగా మంత్రి బెంగళూరుకి బయలుదేరా వెళ్తారు.

# ఏపీలో విమానయాన రంగంలో అవకాశాలు

## - ఏఐ రీసెర్చ్, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి
## - 'ఏఐ సింగపూర్' సంస్థను ఆహ్వానించిన ముఖ్యమంత్రి చంద్రబాబు

**(అంకుశం, అమరావతి, జూలై 29) :** ఆంధ్రప్రదేశ్ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ హబ్గా అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సింగపూర్ పర్యటనలో ఇందుకోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పర్యటన 3వ రోజైన మంగళవారం ఏఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ కంకణవల్లితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఏఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్చేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలని సీఎం ప్రతిపాదించారు. ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. టెక్నాలజీ ప్రమోషన్, డీప్ టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలపైనా చంద్రబాబు - కంకణవల్లి మధ్య చర్చ



జరిగింది. ఎస్ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్జీ జూన్ లిన్ విలిన్తోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టుల నిర్మాణం, అభివృద్ధి ప్రణాళికలను జూన్ లిన్ విలిన్కు ముఖ్యమంత్రి వివరించారు. ఎంఆర్ఓ విధానం ద్వారా కొత్తగా నిర్మించే విమానాశ్రయ ప్రాజెక్టుల్లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి తెలిపారు. ముఖ్యంగా విమానయాన రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఏపీలో పర్యటించి పెట్టుబడులపై ఆలోచన చేయాలని సీఎం చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తర్వలోనే రాష్ట్రానికి తమ కంపెనీ ప్రతినిధులను పంపిస్తామని చెప్పారు. ఎస్ఐఎ ఇంజినీరింగ్ వంటి సంస్థల అనుభవం, టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రపంచ స్థాయి ఎంఆర్ఓ కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని... ఈ కేంద్రం ఏర్పాటుకు విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రాంతాలు అనుకూలమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

## రైతు కుటుంబ సభ్యుల సమక్షంలో రీ సర్వే చేయండి

**- జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్**

**అంకుశం న్యూస్ ధర్మవరం, జులై 29:** శ్రీ సత్యసాయి జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోరీ సర్వే పై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం ధర్మవరం మండలం పోతులనాగేపల్లి గ్రామంలో జరుగుతున్న రీసర్వే ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏ సర్వే నెంబర్ లో రీ సర్వే చేస్తున్నారని, రైతులు ఎవరు అని అడుగగా..సర్వే నెం. 114, 153 భూమిలో రీ సర్వే చేస్తున్నామని, పోతిరెడ్డి, వెంకటరామిరెడ్డి, పెద్దారెడ్డి అనే రైతు లు అని అధికారులు బదులిచ్చారు.రైతు కుటుంబ సభ్యుల సమక్షంలో రీ సర్వే చేయాలని..ఇలా చేస్తే భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు తలెత్తవన్నారు. రీ సర్వే చేస్తున్న వారి పొలాల్లో సంబంధిత కుటుంబ సభ్యులందరూ రీ సర్వే పూర్తి అయ్యే వరకు అక్కడే ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీవో మహేష్, సమాచార శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, మండల సర్వేయర్.. తదితరులు పాల్గొన్నారు.



## ఏపీలో క్రియేటర్ అకాడమీ

**- ఏర్పాటుకు మంత్రి లోకేష్ సమక్షంలో టెజరాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఒప్పందం**







**(అంకుశం, అమరావతి, జూలై 29):** ఆంధ్రప్రదేశ్ లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎపి ప్రభుత్వం మంగళవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హోటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, యూఎస్ ప్రెసిడెంట్ తేజ ధర్మ, యూట్యూబ్ అకాడమీ ఇండియా హెడ్ అర్జున్ దొరైస్వామి, ఎపి ప్రభుత్వం ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఎపి ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత, నైపుణ్యాలను అందించనుండగా, టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం, వారికి అవసరమైన స్కిల్స్, నాలెడ్జి, వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్నారు.


## అనపర్తి మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి




**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 29:** అనపర్తి మండలం అనపర్తి ఎంపీడీఓ కార్యాలయంలో మండల ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం లో పాల్గొని, కూటమి ప్రభుత్వం ఈ సంవత్సరకాలంలో మండలంలో,అదేవిధంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించి, ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల విషయంలో ప్రజాప్రతినిధుల సహకారంతో సమన్వయంతో అధికారులు ముందుకు వెళ్ళాలని సూచించారు. శాఖల వారీగా రివ్యూ చేసి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిచేస్తూ,కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలియచేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రజలకు అవాగాహన కలిపించాలని, పథకాలకు సంబంధించి సమాచారాన్ని ఖితపూర్వకంగా ప్రజాప్రతినిధులకు అందించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. వ్యవసాయం,రోడ్లు,వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ కార్యక్రమాల విషయంలో గత ప్రభుత్వం, కూటమి ప్రభుత్వం మధ్య గల వ్యత్యాసాన్ని సభ్యులకు తెలియచేసిన అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సమావేశంలో అధికారులు, ఎంపీపీ ,ఎంపీటీసీలు, సర్పంచులు,ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## రామచంద్రాపురం టౌన్ పరిధిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి ఇన్చార్జి పిల్లి





**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ జూలై 29:** రామచంద్రాపురం టౌన్ పరిధిలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం లో భాగంగా రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పిల్లి సూర్య ప్రకాష్ మాట్లాడుతూ.. ఎన్నికలముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగడుతూ...రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ.. కూటమి ప్రభుత్వం యొక్క వైఫల్యాలను, మోసపూరిత హామీలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ అబ్జర్వర్ కుడుపూడి శ్రీనివాస రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి,పట్టణ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీధర్, కౌన్సిలర్స్, మరియు అధికార ప్రతినిధులు, అనుబంధ విభాగ అధ్యక్షులు, వార్డు సీనియర్ నాయకులు,కార్యకర్తలు మరియు అభిమానులు పాల్గొన్నారు.